ధాన్యం కోనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట,మే 09 సిరి న్యూస్ :

ధాన్యం కోనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు గన్ని బ్యాగ్, లారీల కొరత, టార్పాలిన్ కవర్లు కోరత ఉందని కలెక్టర్‌కు విన్నవించారు. ఈసందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ధాన్యం తేమశాతం రాగానే గన్ని బ్యాగులు అందజే యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.టార్పాలిన్ కవర్లు, లోడ్ చేయడానికి లారీల కొరత తీర్చాల్సిందిగా సివిల్ సంబంధిత అధికా రులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చా రు. పుల్లూరులో కొనుగోలు కేంద్రం కోసం గవర్నమెంట్ భూమి ఉం దని గ్రామస్తులు తెలుపగా తహసీల్దార్‌ను పంపించి ఎంక్వయిరీ చేయిస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సెంటర్లలో అన్నివసతులుఉండేలాచూసుకోవాలని సెంటర్‌సిబ్బందిని ఆదేశించారు.

రైతులు రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడాలి : ఎస్.రమాదేవి

మిరుదొడ్డి, మే 9 (సిరి న్యూస్)

రైతులు తమ వ్యవసాయ భూముల్లో వేసే పంటలకు తక్కువ మోతాదులో రసాయ ఎరువులను వాడాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.రమాదేవి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి టౌన్‌లో రైతులకు సాగు పద్ధతుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాన కాలంలో రైతులు కొనుగోలు చేసిన వివిధ రకాల విత్తనాలకు వెంటనే రశీదులను పొందాలని సూచించారు.వరి పంటతో పాటు ప్రత్యామ్నాయ పంటల పై రైతులు దృష్టిని సారించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలతో దిగుబడులలో కూడా గణనీయమైన మార్పు ఉంటుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో ఏవో బోనాల మల్లేశం, ఏఈవో రేఖ, రైతులు తదితరులు పాల్గొన్నారు.ం

దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, మే 9 (సిరి న్యూస్)

జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా పారిశ్రామిక రంగ అభివృద్ధికి ఒప్పంద పద్ధతిలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 చివరి తేదీగా ఉన్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 8297384192 సంప్రదించాలన్నారు.ం

చేపల వేటకు వెళ్లి వ్యక్తి దుర్మరణం

వెల్దుర్తి మే 9 సిరి న్యూస్ :

వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కేతావత్ గోపాల్(35) కొప్పుల పల్లి గ్రామంలో గల హల్దిప్రాజెక్టు లోనికి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతిచెందాడు. మృతుని భార్య కేతావత్ చిక్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్దుర్తి పోలీసులు తెలిపారు.

రాయపోల్ కేజీబీవీలో ఒకేషనల్ కోర్సులు

రాయపోల్, మే 9 సిరి న్యూస్ :

రాయపోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసిందని కేజీబీవీ ప్రిన్సిపాల్ సుగంధలత తెలిపారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ఒకేషనల్ విభాగంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ), మెడికల్ ల్యాబోలేటరీ టెక్నాలజీ (ఎంఎల్‌టీ) కోర్సులు ప్రారంభం కానున్నాయి. ఆసక్తి కలిగిన విద్యార్థులు కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం కొత్తగా ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టడంతో ఈ ప్రాంత విద్యార్థినిలకు ఎంతో ఉపయోగపడనున్నది.కాగా, కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాల ప్రస్తుతం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. కేజీబీవీకి పక్కా భవన నిర్మాణ పనులు గత కొన్ని సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయి. ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టడం వలన రాయపోల్ కస్తూర్బా గాంధీ పాఠశాలకు పక్కా భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని మండల ప్రజలు, విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు. అధికారులు స్పందించి కేజీబీవీ నూతన భవనాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మిరుదొడ్డి, మే 9 :

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో గ్రామాల్లోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండం రాజమహేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నంట బాపురెడ్డి అన్నారు. శుక్రవారం కొండాపూర్ గ్రామానికి చెందిన బాధితులు భీమరి యాదగిరికి రూ.36 వేలు, బైండ్ల యాదమ్మకు రూ.23 వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఆనారోగ్యంతో బాధపడే బాధితులు వెంటనే సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, నరేశ్, రాజు, వివేక్, శ్రీకాంత్, నర్సింహులు పాల్గొన్నారు.

కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణం పనుల పరిశీలన

గుమ్మడిదల, మే 9 సిరి న్యూస్

నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణం పనులను శ్రీమద్ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షించారు.శుక్రవారం గుమ్మడిదల గ్రామంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న 16 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం నిర్మాణం చేపడుతున్న పనుల పర్యవేక్షణ గావించారు. ఆలయ మర్యాదలతో ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడితోపాటు ఆలయం చుట్టూ నిర్మాణం జరుగుతున్న తీరును పరిశీలించారు. ఆయన వెంట దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు రంగనాథ చార్యులు అచ్యుతశర్మ, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పోచుగారి రవీందర్ రెడ్డి, పోచుగారి శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజ్ , రాములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారుం.

నూతన హోటల్ ప్రారంభం

సంగారెడ్డి, మే 9 (సిరి న్యూస్)

సంగారెడ్డి పట్టణంలో ఆరు హోటల్‌ను హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తూర్పు భరత్ సాయిరెడ్డి, హోటల్ నిర్వాహకులు అల్లూరి బాలకృష్ణ రాజు, శ్రీనివాస వర్మ, బత్తుల నరేష్, రత్నాకర్ రాజు, రాంబాబు, రాజు, మల్లె పార్వతి, రామరాజు, చంద్రకళ పాల్గొన్నారు.ం

మురళీనాయక్‌కు నివాళులు

సంగారెడ్డి, మే 9 (సిరి న్యూస్)

భారత పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న వేళ వీరమరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్‌కు గిరిజన సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు స్థానిక ఐబి దగ్గర గల అమరవీరుల స్తూపం దగ్గర క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు.